



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 16 అక్టోబర్ 2025 6 పేజీలు

### ధాన్యం సేకరణ ప్రక్రియ


# సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు

- పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా సరిహద్దులలో గట్టి నిఘా
- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి
- ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశామని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంత్రుల దృష్టికి తెచ్చారు. జిల్లాలో ఈ సారి ఖరీఫ్ లో 4.37 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారని, 12 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాలలో ధాన్యం దిగుబడులు వస్తున్నందున (మిగతా 2లో)





### నెత్తురోడిన

# జాతీయ రహదారి

- ఒకే కుటుంబానికి చెందిన నలుగురి మృతి
- కుటుంబ సభ్యులను కబలించిన టిప్పర్

**సూర్య- బిక్కనూర్**

మండలంలో బుధవారం విషాద సంఘటన జరిగింది. మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో 44వ జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల కామారెడ్డి నుండి ఎలక్ట్రికల్ స్కూటపై వస్తున్న ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కిషన్ కుటుంబ సభ్యులను రాంగ్ రూటులో అతివేగంగా దూసుకు వచ్చిన టిప్పర్ స్కూటీని ఢీకొట్టడంతో (మిగతా 2లో)









### ఆర్వోబీలకు నిధులు విడుదల చేయకుంటే

# నిరాహార దీక్ష చేస్తా

- ఎంపీ ధర్మపురి అర్వింద్



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లాలోని ఆర్వోబీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకుంటే వారంలో నిరాహార దీక్ష చేపడుతానని ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఎంపీ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని అడవి మామిడిపల్లి ఆర్వోబీకి రూ.22 కోట్లు అవసరమైతే, కొన్ని ఏళ్ల క్రితమే సుమారు రూ.18 కోట్లు డిపాజిట్ చేసినట్లు తెలిపారు. అయితే గత ప్రభుత్వం నిధులను మళ్లించిందన్నారు. అలాగే మాధవ్ నగర్ ఆర్వోబీకి కేంద్రం నుంచి (మిగతా 2లో)


### బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల

# సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక – ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాంశాలలలో చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ (మిగతా 2లో)



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచేలా చూడాలి



- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ డీఈలు, పంచాయతీ కార్యదర్శులు (మిగతా 2లో)



# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే జిల్లాలో 274 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, ఈ కేంద్రాలలో ధాన్యం సేకరణ జరిపేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. గత సీజన్ లో 606 కేంద్రాలు ఉండగా, ఈసారి 676 కేంద్రాలను నెలకొల్పుతున్నామని అన్నారు. రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, రైతులు ధాన్యం విక్రయించిన 24 గంటల లోపే ట్యాబ్ ఎంట్రీ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. కాగా, జిల్లాకు 1582 అదనపు టార్పాలిన్లు కేటాయించాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 66.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సాగు చేసినందున, 148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుందని తెలిపారు. బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున, పొరుగు ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పర్చుకుని సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం వాటిల్లకుండా, ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో బిల్లులకు సంబంధించిన డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్ సరిపడా సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకుని వెంటదివెంట ధాన్యం తూకం జరిగేలా, ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా జరిగేలా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు. ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ను నెలకొల్పాలని ఆదేశించారు. రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని హితవు పలికారు. పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు సరిపడా గిడ్డంగులు, స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని సూచించారు. వీ.సీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, డీసీఓ శ్రీనివాస్, డీటీఓ ఉమా మహేశ్వర్ రావు, మార్కెటింగ్ ఏ.డీ గంగవ్వ, తూనికలు కొలతల శాఖ అధికారి సుజాత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచేలా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)



పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేద ప్రజలు సౌకర్యవంతంగా సొంత ఇంటిలో నివసించాలనే కలను సహకారం చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకమును తీసుకు వచ్చిందని ప్రభుత్వ లక్ష్యం మేరకు జిల్లాకు మంజూరు చేసిన అన్ని ఇండ్ల నిర్మాణాలు కచ్చి తంగా ప్రారంభమై నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో మొత్తం 11679 ఇండ్ల నిర్మాణానికి మహిళల పేరున అప్రూవల్ ఇవ్వడం జరిగిందని, వివిధ మండలాలలో జరుగుతున్న ప్రగతి మరింత వేగంగా జరగడానికి మండల స్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రామపంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాలని, ఎంపీడీవోలు, ఎంపీవోలు పర్యవేక్షణ చేయాలని, జిల్లా స్థాయి అధికారులు కూడా వారికి మార్గదర్శనం చేయాలని ఆదేశించారు. సాంక్షన్ చేయబడి ఇప్పటివరకు ప్రారంభంగాన్ని ఇండ్లకు వెంటనే మార్కవుట్ ఇవ్వాలని, మార్కవుట్ ఇచ్చిన ఇళ్లలో బేస్మెంట్ లెవల్ కు వచ్చే విధంగా తగు చేపట్టాలని అధికారులకు సూచించారు. రాబోయే 15 రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన అన్ని స్టేజిలలో ఉన్న ఇండ్ల నిర్మాణాల అభివృద్ధిని కనబరచాలని ప్రత్యేకంగా సూచించవలసినది. ఇందిరమ్మ ఇళ్లకు నిర్మాణానికి ఐకెపి ఆర్థిక సహాయము అందించాలని ఐకెపి ఆర్థిక సహాయం అందించే విషయంలో ఐకెపి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన ఇసుకను సరఫరా చేయడంలో సంబంధిత ఆర్డీవోలు మరియు తహసీల్దారులు తగు చర్యలు తీసుకోవలసిందిగా సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను రాబోవు 15 రోజులలో పూర్తి చేసేలా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు గల అధికారులకు పూర్తి బాధ్యత వహించే విధంగా ఆయా స్థాయిలలో పని విభజన చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వహించిన అధికా రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, డిఆర్డిఓ సురేందర్, డిపిఓ మురళి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్లపై చర్యలు.. కానిస్టేబుల్‌పై బదిలీ వేటు..

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్?ఒకటో టౌన్?ో పని చేస్తున్న కానిస్టేబుల్ ఖాలిద్‌పై సీపీ సాయిచైతన్య చర్యలు తీసుకున్నారు. బోధన్? టౌన్?కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. తక్షణమే ఒకటో టౌన్? నుంచి రిలీవ్? చేయాలని ఎస్?హెచ్?వో రఘుపతిని ఆదేశించారు. కాగా.. ఒకటో టౌన్?లో పనిచేస్తున్న ఖాలిద్? అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. స్టేషన్?కు వచ్చే ఫిర్యాదుదారులతో పాటు స్టేషన్? బెయిల్?, పలు కేసుల్లో వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులున్నాయి. ఈ విషయమై సీపీ సాయిచైతన్యకు పలువురు ఫిర్యాదు చేశారు.దీనిపై విచారణ జరిపించిన సీపీ సాయిచైతన్య ప్రాథమిక విచారణ అనంతరం కానిస్టేబుల్?పై బదిలీ వేటు వేశారు.కాగా.. ఛార్జ్ మెమో కూడా జారీ చేయనున్నట్లు సమాచారం.వసూళ్ల చేయించిం దెవరు. .ఒకటో టౌన్? పరిధిలో గత కొద్ది నెలలుగా అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతున్నట్లు బలమైన ఆరోపణలున్నాయి. ఏ చిన్న కేసును కూడా వదలకుండా ముక్కుపిండి మరీ డబ్బులు దండుకుంటున్నట్లు ఫిర్యాదులున్నాయి. ఈ




వ్యవహారంలో ఖాలిద్? తెరముందుండి వసూళ్లు చేసినప్పటికీ.. తెరవెనుక వసూళ్లు చేయించినవారు ఎవరనేది చర్చ జరుగుతోంది.వారిపై కూడా చర్యలు ఉంటాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.

## ఆర్వోబీలకు నిధులు విడుదల చేయకుంటే నిరాహార దీక్ష చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే నిధుల్లో 70% వచ్చాయన్నారు.అధికారులు బాధ్యతను నిర్వర్తించాలి...బిల్లులకు సంబంధించి జిల్లా అధికారులు తమ బాధ్యతలను నిర్వర్తించాలని ఎంపీ అరవింద్ సూచించారు.రెండు నెలల క్రితం కలెక్టర్‌తో సమీక్ష నిర్వహించినా ఇప్పటివరకు ఇలాంటి పురోగతి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోసం కాకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.పీసీసీ చీఫ్‌కు సబ్జెక్ట్ తెలియదు...పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు ఆర్వోబీ నిధులపై సరైన అవగాహన లేదని ఎంపీ విమర్శించారు. ముందుగా సబ్జెక్ట్ తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.కేంద్ర నిధులే రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం బీజేపీపై బురద జల్లి బీఆర్ఎస్‌ను కాపాడే ప్రయత్నం చేస్తుందన్నారు. కాళేశ్వరంపై రాష్ట్ర ప్రభుత్వమే కమిటీ వేసి అవకతవకలు ఉన్నాయని తేలినా.. ఏమి చేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో దొంగ ఓట్లతో పాటు దొంగ పాస్పోర్టులు చేశారన్నారు. ఎక్కువగా డ్రగ్స్ సరఫరా అయ్యేది జూబ్లీహిల్స్ లోనే అని,లోకల్ నాయకులను కాపాడింది కేటీఆర్ అని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత రాజీనామా లేక ఇస్తే ఎందుకు ఆమోదించడం లేదని ప్రశ్నించారు.దేశభద్రతకు కల్వకుంట్ల కుటుంబం పెద్ద ముప్పు అని విమర్శించారు. సమావేశంలో పసుపు బోర్డు జాతీయ ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్యనారాయణ గుప్తా,రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతంచర్ల లక్ష్మీనారాయణ నాగోల్ల లక్ష్మీనారాయణ, న్యాలం రాజు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, సంక్షేమ శాఖల అధికారులు ఈ వీ.సీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం కింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు రజిత, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగురావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెత్తురోడిన జాతీయ రహదారి

(మొదటి పేజీ తరువాయి)

స్కూటీ పై ప్రయాణిస్తున్న కిషన్(53) జాస్లీన్(29) జోయల్ ప్రకాష్(04) ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా, జోయల్ జాన్సన్ అనే ఐదు నెలల బాబు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. రోడ్డు ప్రమాదం సంభవించడంతో జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. టిప్పర్ రాంగ్ రూట్లో రావడం వల్లే ప్రమాదం సంభవించిందని స్థానికులు ఆరోపించారు. ఒకే కుటుంబ సభ్యులు మృతి చెందడంతో గ్రామస్తులు కంటతడి పెట్టారు. కాగా ఆదిలాబాదుకు కిషన్ కామారెడ్డిలో నివాసం ఉంటున్న కూతురు జాస్లిన్.. బిక్కనూర్ మండల కేంద్రంలో కిషన్ సోదరి స్వరూప ఆశా కార్యకర్తగా విధులు నిర్వహిస్తుండడంతో, బుధవారం కావడంతో నెలవారి టీకా ఇప్పించేందుకు బిక్కనూర్‌కు వస్తున్న క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ మేరకు మృతదేహాలను పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. టిప్పర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

సూర్య,లింగంపేట్



లింగంపేట్ మండలంలోని ముంబాజిపేట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు గుర్రపు చంద్రయ్య,గుర్రపు విజయ్,లు ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ తెలిపారు.బుధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రామ్ రెడ్డి, నగేష్,గుండ బాల్ కిషన్,కొలగరి రాజు,రాజేశ్వర్ గౌడ్,జనార్ధన్ గౌడ్,రవీందర్ చారి,తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ బ్రెయిన్ యోగా వలన విద్యార్థులకు మేలు

## అంతర్జాతీయ ప్రచారకులు అందె జీవన్ రావు

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆర్యసమాజ్ ఇందూరు చే నిర్వహింపబడే రాధా కృష్ణ ఉన్నత పాఠశాలలో "సూపర్ బ్రెయిన్ యోగా" అనే అంశంపై గుంజీళ్ళ అంతర్జాతీయ ప్రచారకులు అందె జీవన్ రావు కార్యశాల నిర్వహించినారు. ఈ కార్యశాలలో అందె జీవన్ రావు సూపర్ బ్రెయిన్ యోగ" యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ దీనిని మెదడును చురుకుదనం చేసే వ్యాయామంగా అంతర్జాతీయంగా సాధన చేస్తున్నారని తెలిపినారు. సూపర్ బ్రెయిన్ యోగ అనేది గుంజీళ్ళ మెరుగైన విధానమని, క్రమ పద్ధతిలో సూపర్ బ్రెయిన్ యోగ చేయడం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందని తాజా పరిశోధనలు తెలియజేస్తున్నాయని ఆ పరిశోధన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి




నారు. సూపర్ బ్రెయిన్ యోగా చేయడం వలన జ్ఞాపక శక్తి, ఏకాగ్రత, మెరుగైన శ్రద్ధ, సమస్యా పరిష్కారం, అభ్యసనం, గుర్తుంచుకోవడం, సృజనాత్మకత, మానసిక పెరుగుదల, మానసిక సమతుల్యత మొదలైనవి పెంపొంది సమస్యలు మరియు ఆందోళనల నుండి ఉపశమనం కలుగుతుందని తెలిపినారు. యోగ ప్రాముఖ్యత పెరుగుతున్న తరుణంలో సూపర్ బ్రెయిన్ యోగా వలన విద్యార్థులకు మేలు జరుగుతుందని అన్నారు. కావునా గుంజీళ్లు తీయడాన్ని శిక్షగా కాకుండా శిక్షణగా పరిగణించాలని అన్నారు. బహుళ ప్రయోజనాలు ఉన్న సూపర్ బ్రెయిన్ యోగాను పాఠశాలలో శిక్షణలో భాగంగానే పరిగణించి అమలు చేయడం ద్వారా విద్యార్థి లోకం సమగ్రాభివృద్ధికి దోహదపడవచ్చునని అందె జీవన్ రావు తెలిపినారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా చేయించినారు. తాను జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో సమర్పించిన పరిశోధనా పత్రాల ప్రతులను ప్రధానోపాధ్యాయురాలు అనిత నకు అందజేసినారు. కార్యక్రమంలో ఆర్యసమాజ్ సెక్రటరీ నారాయణ ,బోధనా సిబ్బంది అఖిల, స్రవంతి, సృజన పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ సబ్ జూనియర్ బాలికల కబడ్డీ పోటీలకు కల్లెడ విద్యార్థిని ఎంపిక

**సూర్య ఇందూర్**



ఈనెల 14 తేదీన కలెక్టర్ గ్రౌండ్స్ నందు జరిగినటువంటి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సబ్ జూనియర్ బాలికల మరియు బాలుర కబడ్డీ జట్ల ఎంపికలలో బాలికల విభాగంలో జిల్లా పరిషత్ పాఠశాల కల్లెడ విద్యార్థిని పి. తేజశ్రీ మంచి ప్రతిభ కనబరిచి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. అర్. నాగరాజు గారు తెలియజేశారు. ఎంపికైన క్రీడాకారిణి ఈనెల 16 వ తేదీ నుండి సంగారెడ్డి జిల్లా లో జరగబోయే ఎస్ జి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలలో పాల్గొనడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణిని మరియు అందుకు ప్రోత్సహించినటువంటి పాఠశాల PD పింజ సురేందర్ ను పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎస్ ఆర్ నాగరాజు , మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందము, గ్రామ ప్రజా ప్రతినిధులు, విడిసి సభ్యులు మరియు యువజన సంఘాల నాయకులు, క్రీడాభిమానులు అభినందించారు.

## SGF అండర్ -17 రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఆర్మూర్ గురుకుల పాఠశాల విద్యార్థి బి. జస్వంత్

**సూర్య ఇందూర్**



అండర్ -17 SGF వాలీబాల్ విభాగంలో ఉమ్మడి జిల్లా కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం ఎస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లా వాలీబాల్ జట్టులో ఉత్తమ ప్రతిభ కనబరిచి టీం కెప్టెన్ గా బి. జస్వంత్ ఎంపికయ్యాడని ఆర్మూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ కే. సాయన్న. అభినందించారు, రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 16 నుంచి 18 వరకు సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు మైత్రి మైదానంలో జరుగుతాయని వైస్ ప్రిన్సిపల్ చక్రపాణి, దయాలు, గంగాధర్, రాజేశ్వర్, వ్యాయామ ఉపాధ్యాయులు పిడి బి. జ్ఞానేశ్వర్ పి ఈ టి కే. రాజేందర్. నరేష్. పాఠశాల కళాశాల బృందం మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ బి. జస్వంత్ అందించారు

## అబ్దుల్ కలాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



దేశ మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త స్వర్గీయ అబ్దుల్ కలాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. బుధవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ భూమ్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి, అఖిలపక్ష నాయకులు తక్కల్ల రవీందర్ రెడ్డి, వినోద్ గౌడ్, శశి, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ గ్రామస్తులు పాల్గొన్నారు

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రం లో అంబే ద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం మాజీ రాష్ట్రపతి మిస్సైల్ రాకెట్ పితామహుడు ఏపీజే అబ్దుల్ కలాం 97 వ జయంతి సందర్భంగా మహనీయుని చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. భారతదేశానికి కీర్తిని చాటిన మహనీయుడు మరియు భారతరత్న పద్మభూషణ్ అవార్డు గ్రహీత దేశాన్ని టెక్నాలజీ వైపు నడిపించిన మహనీయుడు ఆయన సేవలు మరువలేమ న్నారు . ఆ మహనీయుని జయంతిని ప్రతి సంవత్సరం ప్రపంచ విద్యార్థుల దినోత్సవం జరుపుకుంటామన్నారు ఐక్యరాజ్యసమితి 2010 లో ఆ మహా పురుషుని జయంతిని ప్రపంచ విద్య విద్యార్థుల దినోత్సవం గా జరపాలని తీర్మానం చేయడం చాలా సంతోష దాయకమైన విషయం అన్నారు. జయంతి కార్యక్రమంలో ఏవైఎస్ మండల కార్యవర్గ అధ్యక్షులు జే ప్రభా కర్ ,ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్, ఉపాధ్యక్షులు రవికుమార్, మోహన్ దాస్, కార్యదర్శి ఏ సూరజ్ పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం జాన్కంపేట గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని చేపట్ట డం జరిగిందని మండల పశు వైద్యాధికారి సంతోష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచనలు చేస్తూ గాలికుంటు నివారణ వ్యాధి లక్షణాలలో నోటిలో నుండి చొంగ కారడం, నాలుక పగలడం, కాలు గిట్టల మధ్య పుండ్లు ,అనే లక్షణాలు కనబడతాయని కాబట్టి రైతులు ముందస్తుగా టీకాలు వేసుకొని పశువులను ఆరోగ్యంగా ఉంచుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో గ్రామాభివృద్ధి కమిటీ మరియు గ్రామ రైతులు పశుసంవర్ధక శాఖ సిబ్బంది పి సురేష్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ గంగాధర్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ దయానంద్, గోపాలమిత్ర జావిద్, తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన కొమ్ముల శ్రీకర్, పెరుమాండ్ల అరుణ్ గౌడ్, ఇద్దరికి సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోజురు రాజేందర్ ఉపాధ్యక్షులు రాజేశ్వర్ తెలిపారు. వీరు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకున్నందున వీరికి బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి సహకారంతో సహాయనిది చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు సునీల్ రెడ్డికి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమం

**సూర్య మాక్లూర్**



మండలంలోని అమ్రాద్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అక్టోబర్ 15న గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా హ్యాండ్ వాష్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా వైద్య అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్య భద్రత,చేతులను శుభ్రం చేసుకోవడం,ఆహారపు అలవాట్లు,వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాద్యాయులు విజయలక్ష్మి, నీరజ,వాణీ, వసంత,హేమలత పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీల్లో గురుకుల విద్యార్థినుల ప్రతిభ

**సూర్య మాక్లూర్**



నిజామాబాద్ జిల్లా వాలీబాల్ పోటీల్లో దాస్ నగర్ మహాత్మా జ్యోతిభాపులే గురుకుల విద్యార్థినులు రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. అండర్ 17 విభాగంలో జరిగిన వాలీబాల్ పోటీల్లో బాలికలు అక్షయ,గ్రిస్మిక, శ్రీనిధి ,సంజన,జాహ్నవి,భావన లకు ఎస్జీఎఫ్ కార్యదర్శి నాగమణి రజత పతకాలను బహుకరించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిభాపులే గురుకుల ప్రిన్సిపాల్ స్వప్న,ఉపాధ్యాయ బృందం పీడీ నీరజ,పీఈటి పావని, క్రీడాకారులను అభినందించారు.

## తెలంగాణ యూనివర్సిటీ కి అగ్రీ కల్చరల్ డిగ్రీ కాలేజీ

**సూర్య ఇందూర్**




ఇటీవలే తెలంగాణ యూనివర్సిటి లో ఇంజనీరింగ్ కాలేజీ మంజూరి చేసిన ప్రభుత్వం దశబ్దాల నుంచి పెండింగ్లో ఉన్న వ్యవసాయ డిగ్రీ కాలేజీ స్థాపనకు తాజాగా ఆమోదం తెలిపింది. నిజామా బాద్ జిల్లాలో అగ్రికల్చర్ డిగ్రీ కాలేజీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ కాలేజీ ఎక్కడ ఏర్పాటు చెయ్యాలనేది ఇంకా ఖరారు చెయ్య లేదు కానీ అగ్రికల్చరల్ కాలేజీ అవసరమైన భూమి తెలంగాణ యునివర్సి టీ పరిధి లోనే ఉంది అక్కడే కాలేజీకి భూమి కేటాయించనున్నారు.

## స్ట్రీట్ లైట్ వర్కర్ కు విద్యుత్ షాక్

**సూర్య బీబీపేట**



గ్రామపంచాయతీ స్ట్రీట్ లైట్ వర్కర్ కు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తీవ్ర గాయాలు మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ స్ట్రీట్ లైట్ వర్కర్, కొంగర చంద్రం. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో తీవ్ర గాయాలయ్యాయి. దీపావళి పండుగ సందర్భంగా పెద్దమ్మ ఆలయం వద్ద, వీధి దీపాలు పెడుతుండగా, ఈ దుర్ఘటన జరిగిన ట్లు జీపీఈవో రమేష్, కారోబార్ సిద్ధిరాములు తెలిపారు. తక్షణ చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించినట్లు, హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నట్లు, ఎలాంటి ప్రాణాన్ని లేదని, కాలు చేతులు విరిగిం దని, చాతి భాగంలో కాలిందని, కార్మికుని వెంటే ఉండి మెరుగైన వైద్యం అందిస్తున్నామని వారు తెలిపారు. కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.

## కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై యువకుడి ఆత్మహత్య

**సూర్య ఇందూర్**



కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు నిజామాబాద్ నాలుగో టౌన్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. గాయత్రీ నగర్ కు చెందిన మోత్కూరి కిషోర్ (39) వాచ్మెన్ పనిచేస్తున్నాడు. ఇంట్లో చిన్నపాటి గొడవలు జరగడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్కు ఉరి వేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని మార్చురీకి తరలించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఎస్సెస్సీలో మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేత

**- మిలటరీ రిటైర్డ్ అధికారిని అభినందించిన గ్రామస్తులు**

**సూర్య, నాగిరెడ్డి పేట్**

నాగిరెడ్డి పేట్ మండలంలోని ఆత్మకూర్ జడ్పీ హెచ్ ఎస్ కు చెందిన 2023-24, 2024-25 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ పరీక్షల్లో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆత్మకూర్ గ్రామానికి చెందిన మిలటరీ ఇంజనీరింగ్ సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ రిటైర్డ్ అధికారి కుంట రాఘవ రెడ్డి నగదు బహుమతిని అందజేశారు. బుధవారం ఆత్మకూర్ పాఠశాలలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. 2023-24, 2024-25 విద్యాసంవత్సరాల్లో ఎస్సెస్సీ పరీక్షల్లో అత్యధిక మార్కులతో మొదటి ర్యాంకు సాధించిన రజిత ,స్రవంతి విద్యార్థినిలకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు చొప్పున, ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థులు రామ్ చరణ్, భూమయ్య లకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున



నగదు బహుమతిని రాఘవరెడ్డి అందజేశారు. అలాగే పదవ తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులు రాకేష్ ,గౌతమి రెడ్డి ,అనన్య, సహస్ర లకు ఒక్కొక్కరికి 2 వేల రూపాయల చొప్పున నగదు బహుమతిని ఆయన అందజేశారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బెంచీల ఏర్పాటు కోసం 40 వేల రూపాయలను ఆయన పాఠశాల హెచ్ ఎం కు అందజేశారు.రిటైర్డ్ అధికారి రాఘవరెడ్డి ఈ ఆర్థిక సహాయాన్ని తన తల్లిదండ్రులైన క్రీస్తుశేషులు కుంట సంగారెడ్డి, సాయమ్మల పేరిట అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాఘవరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. చదువులో రాణిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి, మండలానికి గుర్తింపు తేవాలని కోరారు. ఎస్సెస్సీ లో మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేసిన రాఘవరెడ్డిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి . గ్రామ మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి ,హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జబీన్, పాఠశాల ఉపాధ్యాయులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరసన కార్యక్రమం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున సిజెఐ భూషణ్ రామ కృష్ణ గవాయ్ పై దాడి చేసిన అడ్వకేట్ ముసుగులో మతోన్మాది రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షించాలని శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మండల అధ్యక్షుడు జిన్న ప్రభాకర్, రామన్నపేట బాబురావు, ప్రొఫెసర్ డా".G క్రాంతి కుమార్, వేల్పూర్ గ్రామ అధ్యక్షుడు మోహన్ దాస్,ఉపాధ్యక్షుడు సౌడ రవికుమార్, మైనార్టీ కమిటీ ఉపాధ్యక్షులు నయీమ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**సూర్య బీబీపేట్**



మండలం లోని తుజాల్పూర్ గ్రామానికి చెందిన పప్పుల శంకర్ అనారోగ్యంతో మరణించగా వాసవి సొసైటీ బీబీపేట నుండి పదివేల రూపాయలు మరియు అంతర్జాతీయ వాసవి క్లబ్ నుండి అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ ఆదేశానుసారం జిల్లా గవర్నర్ శ్రీమతి గట్టు రాణి వాసవి క్లబ్ బీబీపేట సభ్యుల సమక్షంలో 25 వేల రూపాయలు చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు "మహా ప్రస్థానం" కార్యక్రమం కింద ఇవ్వడం జరిగింది.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

**సూర్య- నవీపేట్**



మండలంలో గల వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ద్యాగ సరిన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ను కోరినారు. బుధవారం నిజామాబాద్ ఎంపీ అరవింద్ నివాసంలో పలువురు బిజెపి నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. కోస్లి గ్రామంలో హరే రామ గోశాల షెడ్డు నిర్మాణం, అభంగపట్నం కుల సంఘ భవన నిర్మాణం, యంచ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ భవన నిర్మాణం, మహంతం గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ భవనానికి ప్రహరీ గోడ నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరినారు. అందుకు వచ్చే బడ్జెట్ లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తానని పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ వాగ్దానం చేశారని సరిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటీ సెల్ ఇన్చార్జి పిల్లి శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శులు రాజేందర్ గౌడ్, భూషణ్, కన్వీనర్ ఆనంద్, శ్రీనివాస్ గౌడ్, సాయన్న, పంద్ల శ్రీనివాస్, రాము, భునాది ప్రవీణ్, గణేష్, భూమయ్య, సందీప్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద రెడ్డి కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తా

**- మండల రెడ్డి సంఘ అధ్యక్షుడు**

**సూర్య- బిక్కనూర్**



నిరుపేద రెడ్డి కులస్తుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని మండల రెడ్డి సంక్షేమ సంఘ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి చెప్పారు. బుధవారం రెడ్డి సంఘ నూతన కార్యవర్గ సభ్యులను పట్టణ రెడ్డి సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పట్టణ రెడ్డి సంఘ సభ్యులు మాట్లాడుతూ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన రెడ్డి సంఘ సభ్యులు రెడ్డిల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘ వైస్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, రామ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, సెక్రటరీ బాపురెడ్డి కృష్ణం రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, బాపురెడ్డి, కృష్ణారెడ్డి, మండల రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల చేయూత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన కొండగారి మాధవి(28) అనే వివాహిత కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న స్థానిక బిఆర్ఎస్ నాయకులు బుధవారం తక్షణ సహాయం కింద 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ నాగర్తి భూమి రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు తక్కల రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పోతిరెడ్డి, పైతరి స్వామి, గ్రామ పార్టీ నాయకులు ఉన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ క్యాంపస్ ఈకో బజార్

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల కామారెడ్డిలో గురువారం నాడు విద్యార్థులచే ఫుడ్ ఫెస్టివల్ క్యాంపస్ ఈకో బజార్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నారు.ఈ కార్యక్రమం విద్యార్థులకు పర్యావరణ అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ మాట్లాడుతూ ... విద్యార్థులు ఆహార రంగంలోని అవకాశాల గురించి ఎంటర్ప్రెన్యూర్ స్కిల్స్ , టీం వర్క్, నాయకత్వ లక్షణాలు, మార్కెట్ యొక్క ప్రణాళిక,వస్తువు అమ్మకం, స్టాల్ ఏర్పాటు సుందరీకరణ తదితర విషయాలపై అవగాహన పొందటానికి ఉపయోగపడుతుందని, ఈకో బజార్లో పర్యావరణ,స్నేహ పూర్వక ఉత్పత్తులు సేవలు ప్రదర్శించబడతాయని అన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళకు చేయూత

**సూర్య కమ్మర్ పల్లి**



నిరుపేద మహిళ సంపంగి మాధురికి కమ్మర్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం కుట్టు మిషన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కమ్మర్ పల్లి మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లుక్క గంగాధర్ మాట్లాడుతూ సంపంగి మాధురి భర్త బాలరాజ్ మరణించడంతో తన ఇద్దరు పిల్లలను పోషిస్తూ కుటుంబ భారాన్ని మోస్తున్న తరుణంలో,లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా ఇలాంటి నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ ఇస్తే స్వయం ఉపాధి చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించడంతో పాటు వారికి చేదోడు వాదోడుగా ఉంటుందని భావించి కుట్టు మిషన్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రేవతి గంగాధర్, కోశాధికారి తెడ్డు రమేష్,ఉపాధ్యక్షుడు సున్నం మోహన్,కార్యవర్గ సభ్యులు సుంకరి విజయ్ కుమార్ నోముల నరేందర్,చింత ప్రదీప్, పాలేపు నర్సయ్య,చంద్ర శేఖర్,పవన్, తదితరులు పాల్గొన్నారు

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**సూర్య- బిక్కనూర్**



జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని మండల పశు వైద్యాధికారి డాక్టర్ దేవేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 142 పశువులకు గాలి కుంటు నివారణ టీకాలను ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చేనెల పదో తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో పశువులకు వ్యాధి నిరోధక టీకాల ను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకేంద్ర అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, డైరెక్టర్లు బాపురెడ్డి, కమలాకర్, గంగారెడ్డి, రవి, పాలకేంద్ర సెక్రటరీ భాస్కర్, పశు వైద్య సిబ్బంది మోహన్, భరత్, ప్రదీప్, సురేష్, మహేష్ గౌడ్, సందీప్, గ్రామ రైతులు పాల్గొన్నారు

## ఉచిత ఆరోగ్య శిబిరం

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సోషల్ వర్కర్ ఒడ్డే రవి ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం బుధవారం ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి వైద్యులు 120 మంది రోగులకు పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని త్వరలో మరోసారి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తామని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సోషల్ వర్కర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శశాంక్, అశ్విని, రవి మోహన్, సిఐటియు నాయకులు నాయక్ వాడి శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది రమేష్, రవి, సంగమేశ్వర్, శ్రీకాంత్, ఆంజనేయులు దేవకి తదితరులు పాల్గొన్నారు.

## సిటీ మోడల్ లో ట్రాఫిక్ నిబంధనలు

**సూర్య కామారెడ్డి టౌన్**



పట్టణంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు ఒక నిర్దిష్టమైన పద్ధతిలో శాశ్వత ప్రాతిపదికన భవిష్యత్తులో ఎలాంటి తప్పులు పునరావృతం కాకుండా, ఎస్పీ ఆదేశాల మేరకు ఏఎస్పీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ రవాణా వ్యవస్థను ఒక క్రమ పద్ధతిలో ఏర్పాటు చేయడానికి ప్రణాళికబద్ధంగా ట్రాఫిక్ నియమ నిబంధనలకు అనుగుణంగా రోడ్లు, ఎక్కడైతే యూటర్న్లు అవసరమో వాటిని ఏర్పాటు చేయడంలో పోలీసు వ్యవస్థ నిమగ్నమైంది.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య- నవీపేట్**



నవీపేట్ సెక్షన్ పరిధిలో గల 13/11 కెవి యంచ విద్యుత్ ఉప కేంద్రం నందు మరమ్మత్తుల కారణంగా గురువారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారి ఏడిఈఈ ప్రశాంత్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున 13/11 కెవి యంచ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజేష్ సహా పలువురు బీజేపీలో చేరిక

**సూర్య బాన్సువాడ రూరల్**

బాన్సువాడ బీజేపీ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో బీర్కూరు మండలం రైతునగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజేష్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. ఈ కార్యక్రమానికి బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎండల లక్ష్మీనారాయణ,కామారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు నీలం చినరాజు లు అధ్యక్షత వహించారు. రాజేష్‌తో పాటు మాజీ వార్డ్ మెంబర్ నర్సా గౌడ్,మాజీ ఉపసర్పంచ్ మొగులయ్య, బుక్కా రెడ్డి,మాల్గొండ మహేంద్ర,ప్రసాద్,శివరాజ్తో సహా సుమారు 30 మంది యువకులు కూడా బీజేపీలో చేరారు.ఈ సంద ర్భంగా బీజేపీ నాయకులు మాట్లా డుతూ,దేశ ప్రధాని నరేంద్ర



మోడీ చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు చూసి ప్రజలు,యువత, నాయకులు బీజేపీలో చేరుతున్నా రని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ప్రజలకు బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించాలన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలోపేతం కావడానికి కృషి చేస్తామని, అధిక సంఖ్యలో జడ్పీ టీసీలు,ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ సభ్యులుబీజేపీనుంచి గెలవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నాగేల్ల సాయికిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్,జిల్లా ఉపాధ్య క్షుడు చిదుర సాయిలు, మండల మాజీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్,మాజీ ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, యోగేష్, బాన్సువాడ టౌన్ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి, ఇతర బీజేపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నా రు.కొత్తగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు మనసుకు హత్తుకున్నాయి.అందుకే భారతీ య జనతా పార్టీలో చేరాము అని తెలిపారు.

## హుండీ లెక్కింపు పూర్తి

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని అటవీ ప్రాంతంలో ఉన్న చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. సహాయ కమిషనర్ (దేవాదాయ శాఖ) నిజామాబాద్ పర్యవేక్షణలో విజయ రామారావు ఆధ్వర్యంలో సుమారు 70 రోజుల తర్వాత 9 హుండీలు విప్పగా మొత్తం రూ.3,36,278/- వచ్చినట్లు ఈవో ప్రభు రాంచంద్రం తెలిపారు. ఇందులో రూ.2,84,940 నగదు, రూ.51,338 నాణేలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి, అర్చకులు, సిబ్బంది, మహిళా సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

### ఉమ్మడి జిల్లా హ్యూమన్ రైట్స్

## అధ్యక్షుడిగా ఎన్నికైన కాదెపురం గంగారం

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండలం బరంగేడిగి గ్రామానికి చెందిన కాదేపురం గంగారం ఉమ్మడి జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఒక ప్రకటనల ద్వారా తెలియజేశారు. ఎన్నికైన గంగారం మాట్లాడుతూ నా వంతు బాధ్యతలు నిర్వహిస్తానని నా పైన నమ్మకం ఉండి బాధ్యతలు అప్పజెప్పినందుకు రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలియజేశారు.

## సంఘటన్ శ్రీజన్ అభియాన్

**సూర్య బాల్కొండ**



జిల్లా అధ్యక్ష నియమాకానికి సంబందించిన అభిప్రాయ సేకరణలో భాగంగా నిర్వహిస్తున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం బాల్కొండ బ్లాక్ ఏ లో నిర్వహించారు ఈ సమావేశాలకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు రిజ్వాన్ అర్షిద్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు పారిజాత నరసింహారెడ్డి, ఆరేపల్లి మోహన్ నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి,బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ హాజరయ్యారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

**సూర్య కామారెడ్డి టౌన్**



తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యం లో బుధవారం సాయంత్రం అబ్దుల్ కలాం జయంతి తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగింది. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్, ప్రతినిధులు శ్యామ్ కుమార్ రామచంద్రం, నాగభూషణం, గంగా ప్రసాద్, మోహన్ రాజ్, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన విద్యార్థులకు స్వాగత సంబరాలు

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగత సంబరాలను ఏర్పాటు చేసి ఘనంగా ఆహ్వానించారు. ఈ సంబరాల్లో కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నూతన ంగా కళాశాలకు వచ్చినటువంటి విద్యార్థులను ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వేడుకలను నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి విద్యార్థి కళాశాలకు రావడం మొదటి మెట్టుగా భావించి, జీవితంలో ఆశయాలు నెరవేర్చుకోవ డానికి ఉపయోగపడుతుందని , విద్యార్థి సరియైన మార్గంలో వెళ్లడానికి మనం అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి ఈ దశ ఎంతో ముఖ్యమని, విద్యార్థులు తప్పటడుగులలో వెళ్లకుండా ఉపాధ్యాయులు బోధించేటువంటి పాఠాలను శ్రద్ధగా విని కళాశాలకు, మీ తల్లిదండ్రులకు పేరు తీసుకువచ్చే విధంగా ముందుకు సాగాలని ఆయన తెలిపారు. అనంతరం గత సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ ఫలితాలు సాధించినటువంటి విద్యార్థులకు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు విట్టల్ విద్యార్థులకు నగదును అందించారు. విద్యార్థులు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు, నాయకులు బసవరా జ్, ఇంగురాములు, అవారి గంగారం, అధ్యాపకులు చంద్రశేఖర్, సతీష్, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఫార్మ సెక్టర్ సదస్సులో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకుడు పైడి ఎల్లారెడ్డీ

**సూర్య,లింగంపేట్**




ఇండియన్ ఫార్మా సెక్టర్ సదస్సులో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి పాల్గొన్నారని లింగంపేట్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ తెలిపారు.ఆయన బుధవారం హైదరాబాదులోని ఇండియన్ ఫార్మ సెక్టర్ సదస్సులో పాల్గొని ఫార్మా రంగం మరింత బలపడేందుకు నాణ్యత సాంకేతిక భద్రత ప్రమాణాలు వంటి అంశాల్లో ముందడుగు వేయాలని దిశగా ఫార్మారంగా సదస్సులో సలహాలు సూచనలు ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫార్మా రంగ ప్రముఖులు రామేశ్వరరావు,రామ్ గోపాల్,నాగయ్య, సత్యనారాయణ తిరిహరి,యాదవేంద్ర శర్మ,ప్రవీణ్ ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడులు

**సూర్య బోధన్**

పోలీసుల మెరుపు దాడులతో భారీ సంఖ్యలో పేకాటరాయుళ్లపై కేసులు నమోదు అయినట్టు స్థానిక ఎస్ఐ సునీల్ తెలిపారు. ఆయన తెలిపిన కథనం ప్రకారం కోటగిరి మండల కేంద్రంలోని రంజని క్లబ్ అలాగే కొల్లూర్ రమేష్ అనే వ్యక్తి ఇంట్లో కొనసాగుతున్న పేకాట శిబిరాలపై స్థానిక పోలీసులు అదనపు బలగాల సహకారంతో విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 15 మందిని అదుపు లోకి తీసుకున్నారు. కాగా ఒకరు పరారీలో ఉండగా సదరు ఇంటి యజమాని కొల్లూర్ రమేష్‌తో కలిపి మొత్తం 17 మందిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. వారి వద్ద నుండి 15 మొబైల్స్, 8 మోటార్ వెహికిల్ వాహనాలు అలాగే రూ.28 వేల 800 నగదును సీజ్ చేశామని ఆయన అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన డీసీవో శ్రీనివాస్

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం డీసీఓ శ్రీనివాస్,విండో ఇంఛార్జి స్వప్న ప్రారంభించారు.ఈ సందర్భంగా డీసీఓ మాట్లాడుతూ రైతులకు తగిన న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని,వరి కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.అలాగే రైతులు తేమ శాతం,బస్తాల కొరత,తూకాల సమస్యలపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,విండో సిబ్బంది పర్యవేక్షణలో పారదర్శకంగా కొనుగోలు జరుగుతుందని తెలిపారు.రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో తమ ధాన్యం విక్రయించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,మాజీ విండో ఛైర్మెన్ అశోక్,మాజీ సర్పంచ్ రాజు,విండో సిబ్బంది విజయ్,నవీన్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడపకండి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల, వాహనం నడిపే వారికే కాకుండా, ఇతరులకు కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని దేవునిపల్లి ఎస్సై రంజిత్ ఒక ప్రకటనలు తెలిపారు. కాబట్టి, ఎవరు కూడా మద్యం తాగి వాహనాలు నడపరాదు. రోజువారి తనికీల భాగంగా, ఈరోజు దేవనపల్లి శివారులో వాహన తనిఖీ నిర్వహించగా, కొంతమంది మద్యం తాగి వాహనం నడిపి దొరకగా, వారిపై కేసు నమోదు చేయడం జరిగి ంది. విలువైన ప్రాణాలను కాపాడడానికి మద్యం తాగి వాహనాలు నడపరాదని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకే ఈ తనిఖీలు చేపడుతున్నామని వాహనదారులు పోలీసులతో సహకరించి మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆయన తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన చో ట రీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఎంపీ నిధులతో 3 ఐమాక్స్ లైట్లు ఏర్పాటు

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని మాగి, వడ్డేపల్లి గ్రామాల్లో ఎంపీ నిధులతో మూడు ఐమాక్స్ లైట్లను మంగళవారం ఏర్పాటు చేశారు.జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ ఎంపీ నిధుల ద్వారా మంజూరైన మూడు ఐమాక్స్ లైట్లను వడ్డేపల్లి గ్రామంలోని పాపేశ్వర ఆలయం వద్ద ఒక లైటును, మాగి గ్రామంలో ఒక లైటును, పిట్లం నిజాంసాగర్ ప్రధాన రహదారి పక్కన మాగి,వడ్డేపల్లి గేట్ల సమీపం లో మధ్యన ఒక లైటును ఏర్పాటు చేశారు.. నూతనంగా ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను నిజాంసాగర్ మండల మాజీ జెడ్పీటిసి చీకోటి నాగలక్ష్మి జయ ప్రదీప్ ఆయా గ్రామాల్లో గ్రామస్తులతో కలిసి కొబ్బరి కాయలు కొట్టి మంగళవారం రాత్రి ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డి. రాజారాం, వడ్డేపల్లి మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ బొజ్జ అంజయ్య, సుదర్శన్ రెడ్డి, కొత్త కాపు మోహన్ రెడ్డి, ఇస్మాయిల్, బొజ్జ భానుప్రసాద్, జగన్ గౌడ్, మంగలి విట్టల్,శేఖర్ మెంగారం పండరి , మామిళ్ళ సత్తయ్య,, సాయిలు, కొప్పుల విట్టల్, చీకోటి పోశయ్య, చింత కింది హనుమయ్య, కటికం సాయిలు, సుదర్శన్ లతోపాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. మాగి వడ్డేపల్లి గ్రామాలకు ఐమాక్స్ లైట్లు మంజూరు చేసినందుకు ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ కు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**సూర్య బోధన్**



సాలుర మండలం ఖాజాపూర్ గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు బోధన్ రూరల్ పోలీసులు మంగళవారం రాత్రి పేకాట స్థావరంపై దాడి జరిపారు. పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి 15 వేల 40 రూపాయలు స్వాధీన పరుచుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్సై మశ్చేందర్ రెడ్డి తెలిపారు.బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో ఎవరైనా పేకాట నిర్వహిస్తే చట్టారీత్య చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# నిర్ణీత గడువు లోపు నిర్మాణాలను పూర్తి చేయాలి

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి - ఆర్.ఓ.బీ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులు, డబుల్ బెడ్రూం పనుల పరిశీలన**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజలకు మరింత మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను కలెక్టర్ బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. మాధవనగర్ వద్ద కొనసాగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బి) పనులతో పాటు ఖలీల్ వాడిలో నిర్మాణంలో ఉన్న వెజ్-నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు, అహ్మదీ బజార్ వద్ద ఖిల్లా రోడ్డును ఆనుకుని అధునాతన సదుపాయాలతో నిర్మించిన సమీకృత మార్కెట్ సముదాయ భవనాన్ని, 80 క్వార్టర్స్, కలెక్టరేట్ పక్కన నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న పనుల గురించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పై అభివృద్ధి పనులకు సంబంధించి ఆయా శాఖల అధికారులతో కలెక్టరేట్ లో సమీక్ష జరిపారు. ఆర్.ఓ.బీ పనులు మందకొడిగా సాగుతుం డడాన్ని గమనించిన కలెక్టర్, ఆర్ అండ్ బీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే



అప్రోచ్ రోడ్, సర్వీస్ రోడ్ల పనులు జరిపించాలని, ఈ మార్గం గుండా రాకపోకలు సాగించే వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయించాలని అన్నారు. ఈ రీతిన పనులు జరిపిస్తే ఎప్పటిలోగా పూర్తవుతాయని నిలదీశారు. ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉన్న ఈ ఆర్.ఓ.బీ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ వేగంగా పనులు జరిపించాలని ఆదేశించారు. నిర్దిష్ట గడువును అనుసరిస్తూ పనులు చేపట్టకపోతే, గుత్తేదారుకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. కాగా, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులు అన్ని వసతులతో అందుబాటులోకి వచ్చేలా ప్రణాళికాబద్ధంగా పనులు జరిపించా లన్నారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన అహ్మదీబజార్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయానికి సంబంధించి న్యాయపరమైన అవాంతరాలను అధిగమిస్తూ, అర్హులైన వారికి నిబంధనలకు అనుగుణంగా దుకాణాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మాణం పూర్తి చేసిన, భవన సముదాయం నిరుపయోగంగా ఉండడం సమంజసం కాదన్నారు. అదేవిధంగా నాగారం 80 క్వార్టర్స్, న్యూ కలెక్టరేట్ కు ఆనుకుని నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ళను లబ్దిదారులకు కేటాయించేందుకు వీలుగా అవసరమైన మరమ్మతులు, పారిశుధ్య పనులు, నెంబరింగ్ వంటి పనులను తక్షణమే జరిపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా విభాగాల పనులను ఏకకాలంలో కొనసాగేలా నిరంతరం పర్యవేక్షణ జరపాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. సకాలంలో పనులు పూర్తి చేసినప్పుడే జిల్లా యంత్రాంగానికి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ డీ.ఈ నివర్తి, నిజామాబాద్ సౌత్ తహసిల్దార్ బాలరాజు తదితరులు ఉన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో భారత 11 వా రాష్ట్రపతి స్వర్గీయులు శ్రీ ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు ఆస్పత్రి సూపరిండెంట్ అడిషనల్ డి ఎం ఈ పి. వెంకటేష్ తెలియజేశారు.ఇట్టి కార్యక్రమానికి సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ అబ్దుల్ కలా చిత్రపటానికి పూలదండ చేసి కొబ్బరికాయ కోసి నివాళి అర్పించడం జరిగినది,ఈ సందర్భంగా సహచట పరిరక్షణ కమిటీ డైరెక్టర్ ఎంఏ సలీం కామారెడ్డి జిల్లా ప్రతినిధులు ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా సలీంకి ఆసుపత్రి సిబ్బంది సాలువతో సత్కరించి సన్మానించినారు.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం రాజన్న, రాష్ట్ర సలహాదారులు కేతు రమణారెడ్డి,జోనల్ అధ్యక్షుడు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, నర్సింగ్ ఆఫీసర్ సంతోష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు న్యాయవాది ఏజీపీ షబానా బేగం,జిల్లా కార్యదర్శి సట్లజమున, మహిళా ప్రతినిధులు ఫరీదా బేగం, భాగ్యలక్ష్మి,జిల్లా ప్రతినిధులు ఎంవి భాస్కర్, జంగం శ్రీనివాస్, గోగుల స్వామి, అన్వర్ గౌరి జిల్లా సలహాదారులు రాజేశ్వర్, శ్రీకాంత్ రెడ్డి,ఈక శ్రీనివాసరావు,మొహమ్మద్ అఖిల్, మీడియా ఇంచార్జ్ సయ్యద్ జావిద్, ఎల్ఐసి కృష్ణ, ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ యాదగిరి, కామారెడ్డి మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాంసింగ్,నర్సింగ్, నర్సింగ్ ఆఫీసర్ హఫీజ్, డాక్టర్ పద్మ, డాక్టర్ అజీమ్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పంపిణీ

**సూర్య బోధన్**



బోధన్ పట్టణం నర్సాపూర్ నాలుగో వార్డ్‌లో తెలంగాణ ప్రభుత్వం పశు వైద్య, పశు సంవర్ధకశాఖ ఆద్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అలాగే దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ, పశువులకు గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో విచ్చేసి ప్రారంభించారు.గాలికుంట వ్యాధి నిరోధక టీకాలు ఆవశ్యకతను రైతులకు తెలిపారు. అలాగే రైతులకు మందులు అందజేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా పశు సమర్ధక శాఖ లకు సహాయ సంచకులు డాక్టర్ గంగాధర్గయ్య. డాక్టర్ బాసరెడ్డి డాక్టర్ మాజిత్, పశు వైద్యులు డాక్టర్ సురేష్, హనుమంత్ రెడ్డి, సాయి కృష్ణ, సిబ్బంది నారాయణ, నాగభూషణం, శ్రీనివాస్, పద్మ, గోపాల మిత్రలు శ్రావణ్, ఆరిఫ్, నర్సాపూర్ గ్రామ రైతులు ఎండి సలీం, నామల రాజగోపాల్, కన్నాడి రవి, మహేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంట నివారణ టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- డిప్యూటీ కలెక్టర్ రవి తేజ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి మండలం దేమి కలాన్ గ్రామములో పాడి పశువులకు గాలికుంటూ టీకాల కార్యక్రమాన్ని శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ ప్రారంభించారు . ఈ కార్యక్రమములో ఆయన మాట్లాడుతూ 7వ విడత గాలి కుంటూ నివారణ టీకాలను పాడిరైతులు తమ పశువులకు తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. లేనిచో రోగం వస్తే పశువులలో పాలదిగుబడి గణనీయంగా తగ్గి, పశువు పునరుత్పత్తి సామర్థ్య ం దెబ్బతింటుందని తెలిపారు. నేటి నుండి 14-11-2025 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలలోని పశువులకు పశు సంవర్ధక శాఖ సిబ్బంది టీకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిదంగా జిల్లా పశువైద్యా ,పశు సంవర్ధక శాఖ అధికారి డా. భాస్కరన్ మాట్లాడుతూ గాలికుంటూ రోగం వస్తే పశువులకు కాళ్ల గెటికెలో మరియు నోట్లో పుండ్లు అవడం వలన పశువు మేత మేయక పాల ఉత్పత్తి తగ్గడం గాని, చనిపోయే ప్రమా దం కూడా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమములో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, మండల పశువైద్యాధికారి డా. రమేష్, పోచయ్య, VLO, బి. కొండల్ రెడ్డి, JVO, ప్రేమ్ సింగ్ JVO, గోపాల మిత్రలు, మరియు విజయ డైరీ డైరెక్టర్ మైసగౌడ్, సెక్రటరీ అనిల్ రెడ్డి, పాడిరైతులు పాల్గొనడం జరిగింది.

## ఒకే కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్యాయత్నం

**సూర్య ఇందూర్**



ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్యయత్నానికి పాల్పడిన హృదయవిదారక ఘటన నగరంలో చోటు చేసుకుంది. ముగ్గురిలో ఒకరు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.నిజామాబాద్ నగరంలోని శివాజీ నగర్ కు చెందిన నాగమణి కృష్ణ దంపతులతో పాటు కొడుకు వంశీలు కుటుంబం కలహాల నేపథ్యంలో మంగళవారం రాత్రి తల్లి తండ్రి,కొడుకు, కలిసి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయ త్నానికి ప్రయత్నించారు. దీంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా తండ్రి దాసరి కిషన్ మృతిచెందినట్లు తెలిపారు. మరోవైపు పెద్ద కుమారుడు వంశీ, తల్లి నాగమణి, ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించా రు.అయితే వంశీ తనకు వివాహం కావడంలేదని మనస్తాపానికి చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం.

## పట్టణ బీజేపీ దళిత మోర్చా కార్యవర్గ ఎన్నిక

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో బుధవారం రోజున కామారెడ్డి పట్టణ బీజేపీ దళిత మోర్చా (SC) నూతన కార్యవర్గాన్ని బుధవారం రోజునబీజేపీ దళిత మోర్చా పట్టణ అధ్యక్షుడు సంగీ రాజేందర్ ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా రాజు, నవీన్, కిషన్, కల్లూరి రూపేష్ , ప్రధాన కార్యదర్శులు గా పత్రి నవీన్, పెరుమండ్ల గంగోలి, కార్యదర్శి లుగా రవీందర్, సత్యనారాయణ, అశోక్, నాగరాజు నరేందర్, కార్యవర్గ సభ్యులుగా సుత్తారి స్వామి , కొన్నింటి గణేష్ , శేఖర్ , భరత్, శివకుమార్ , రవి, శివ, శివరాజు, శంకర్ పడిగే, రాకేష్ కల్లూరి, సన్నీ, బందెల బాలనర్సు, పడిగే కుమార్, కల్లూరి శ్రీకాంత్, రేణుక, గీత, ప్రియా లను నియమిస్తున్నట్లు తెలియజేశారు. పట్టణ బీజేపీ దళిత మోర్చా నూతన కార్యవర్గాన్ని పట్టణ బీజేపీ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ శాలువాలతో సన్మానం చేయటం జరిగింది. బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తూ పార్టీ పటిష్టతకు అందరం కలిసి ముందుకు సాగాలని అన్నారు.

## సిపిఆర్ విధానంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

**సూర్య- బిక్కనూర్**



ప్రస్తుతం వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు వస్తుందని, గుండెపోటు నివారణకు ప్రతి ఒక్కరికి సిపిఆర్ విధానంపై అవగాహన అవసరమని, వైద్యురాలు దివ్య సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సిపిఆర్ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం పలువురికి ఆకస్మాత్తుగా గుండె నొప్పి వస్తుందని, ఆ సమయంలో వెంటనే చేయాల్సిన చికిత్స గురించి తెలిపారు. గుండె నొప్పికి గురైన వ్యక్తికి ఒక చల్లని ప్రదేశంలో పడుకోబెట్టి ఛాతి మధ్య భాగంలో రెండు చేతులను ఒకదానితో ఒకటి కలిపి 30 సార్లు మెల్లిగా నొక్కుతూ తర్వాత నోటి నుండి శ్వాస అందించడం ద్వారా బతికే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ , ఎం.ఎల్.హెచ్.పి ప్రశాంత్, నర్సింగ్ ఆఫీసర్ కవిత, హెల్త్ అసిస్టెంట్ సతీష్ పట్టణవాసులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు రుచిగా వండి పెట్టాలి

**- లింగంపేట్ ఎంపీడీవో నరేష్**

**సూర్య,లింగంపేట్**



మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు రుచిగా వండి పెట్టాలని ఎంపీడీవో నరేష్ మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు.అయన బుధువారం లింగంపేట్ మండలంలోని బాయిన్ప ల్లి,బాణాపూర్ తాండ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం కోర్పోల్, బోనాల్,బాయం పల్లి,బానాపూర్ తాండ, బానాపూర్ గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని లబ్ధిదారులకు సూచించారు.వీరి వెంట వివిధ గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు.

## కామారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి రేసులో నల్లమడుగు షరీఫ్

**-ఒకసారి అవకాశం ఇవ్వాలని ఏఐసిసి అబ్జర్వ్ రాజగోపాల్ కు వినతి**

**సూర్య,లింగంపేట్**




కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి తనకు కేటాయించాలని లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్లమడుగు షరీఫ్ బుధవారం ఏఐసిసి అబ్జర్వర్ రాజగోపాల్ ను కలిశారు. కాంగ్రెస్ పార్టీ గడ్డుకాలంలో ఉన్నప్పుడు తాను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను ఆయనకు తెలియజేశారు.గతంలో కాంగ్రెస్ పార్టీలో వివిధ హెూదాల్లో పనిచేసిన అనుభవం ఉన్నదన్నారు. కామారెడ్డి జిల్లా ప్రచార కమిటీ జనరల్ సెక్రెటరీగా, ఎల్లారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా,డిసిసి జనరల్ సెక్రెటరీగా కాంగ్రెస్ పార్టీకి సేవలు చేశానని గుర్తు చేశారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ వ్యక్తిగ జిల్లా అధ్యక్ష పదవి మైనార్టీ కోర్టులో తనకు కేటాహించాలని కోరారు.ప్రజల సమస్యలపై స్పందించే విధానం,పార్టీ ఆదేశాలను తూచ తప్పకుండా పాటించే తత్వం నాదని అతనికి విన్నవించారు.ఒక్కసారి డిసిసి అధ్యక్షునిగా అవకాశం ఇస్తే జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని అన్నారు.